## ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం..

**దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ**

దుండిగల్, నవంబర్24: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం శంభీపూర్‌కృష్ణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు పనిచేస్తుందని అన్నారు.

## ఘనంగా వీజేఐఎం స్నాతకోత్సవం..




పట్టా స్వీకరిస్తున్న విద్యార్థిని

దుండిగల్,నవంబర్24: విద్యార్థులు భవిశ్యత్‌లో ఉన్నతస్థానాలకు ఎదుగాలంటే సరైనమార్గంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని, దీనికి పట్టుదల, శ్రమ, సహనం అవసరమని డీఆర్‌డీఏ మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్, శాస్తవేత్త, యూ.రాజాబాబు అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లోని విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(వీజేఐఎం) కళాశాలలో 29 స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజాబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2021-23 బ్యాచ్‌కు చెందిన, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం) పూర్తిచేసిన 134మంది విద్యార్థులకు విజ్ఞాన జ్యోతి ప్రెసిడెంట్ దగ్గుబాటి సురేశ్‌బాబుతో కలిసి ధృవీకరణ పత్రాలు(పట్టాలు) అందజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ.. జీవితంలో విజయంసాధించిన ప్రతివ్యక్తి వెనుక ఎంతో శ్రమదాగి ఉంటుందన్న ఆయన విద్యార్థులు తమ కళలను సాకారం చేసుకునేందుకు పూర్తిస్థాయి ప్రతిభాపాఠవాలను వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. విజ్ఞానజ్యోతి ప్రెసిడెంట్ దగ్గుబాటి సురేశ్‌బాబు మాట్లాడుతూ.. పీజీడీఎం పూర్తిచేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ విశాల్‌గుప్త హాజరవగా, వీజేఐఎం డైరెక్టర్ ప్రొ.పీ,శ్రీనివాస్ సుబ్బారావు, చైర్మన్ హరిశ్చంద్రప్రసాద్, జనరల్ సెక్రెటరీ జేఎస్.రావుతో పాటు పీజీడీఎం పూర్తిచేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే.. బీఆర్ఎస్ మళ్లీ రావాలి

**బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ.వివేకానంద్**

దుండిగల్,నవంబర్24: అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే .. కేసీఆర్ సర్కార్ మళ్లీరావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి, రంగరారెడ్డినగర్ డివిజన్‌లోని ఇందిరాగాంధీనగర్, ఎన్టీఆర్‌స్టాచ్యూ, సుమిత్రనగర్,గిరినగర్ టెంపుల్‌లేన్, బీజేఆర్‌నగర్,రంగారెడ్డినగర్, ఓం జెండా, పంచశీలకాలనీ, జీశాన్ బస్తీ, దావూద్‌బస్తీ, వెంకట్‌రాంరెడ్డినగర్, చర్చిలైన్, వసతినవ్య అపార్ట్‌మెంట్స్, విజయనగర్ కాలనీ, నందానగర్‌లల్లో స్థానిక కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీల్లో మౌలికవసతులు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందాయన్నారు. రానున్న కాలంలో మరింత జరుగాలన్నా.. సంక్షేమపథకాలు కొనసాగాలన్నా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుపై ఓటువేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొబెట్టాలని కోరారు. ఈ వీఎంలో మూడోనంబర్‌లో ఉన్న తనకు ఓటు వేయాలని వివేకానంద్ విజ్ఞప్తి చేశారు. కాగా వివేకానంద్ ప్రచారానికి విశేషస్పందన లభించింది, అడుగడుగునా వివేకానంద్‌కు మహిళలు బ్రహ్మరథం పట్టారు.

● దశాబ్దాల నాటి సమస్యలను తొమ్మిదినర ఏండ్లలోనే పరిష్కరించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమే అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులోని గార్డెన్ సొసైటీ, 16వ వార్డులోని గంస్థాన్‌లో శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర్య భారతంలో 75ఏండ్ల కాలంలో జాతీయపార్టీలు చేయలేని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలోనే సీఎంకేసీఆర్ చేసి చూపించారన్నారు. ఇందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జరిగినే అభివృద్దే సాక్ష్యమన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ఈ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో రూ.6వేల కోట్ల పై చిలుకు నిధులతో కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గతంలో కుత్బుల్లాపూర్ ఎట్లుండే..? ఇప్పుడు ఎలా ఉంది అనే అంశాలను ప్రజలు బేరీజు వేసుకుని ఓటు వేయాలన్నారు. అభివృద్ధికి చిరునామగా మారిన బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అభివృద్ధిని కోరుకునే ప్రతిఒక్కరు తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంతరావు, దూదిమెట్ల సోమేశ్‌యాదవ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రంగారెడ్డినగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ తదితరులు

● చేసిన అభివృద్ధిని చూసీ కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

● ప్రతిపక్ష పార్టీల నేతలు చెప్పే కల్లబొల్లి మాటలు విని విలువైన ఓటును వృథా చేయొద్దని, ప్రలజకు అందుబాటులో నమ్మకంగా ఉండే నాయకుడికి, పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికే వేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం (సర్కిల్) డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ ఏబీసీ, ఎన్టీఆర్‌నగర్ ఏబీ,రోడామిస్త్రీనగర్,ఇంద్రానగర్ ఏ, బీ, చంద్రగిరినగర్, లెనిన్‌నగర్, అంబేద్కర్‌నగర్ ఉమాదేవినగర్‌లల్లో డివిజన్ కార్పొరేటర్ రావులశేషగిరిరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

● చింతల్ డివిజన్ పరిధిలోని ఎల్‌బీ నగర్, శ్రీనివాస్‌నగర్, పద్మశాలీబస్తీ, వివేకానందనగర్, రోడామిస్త్రీనగర్, వల్లభాయ్‌పటేల్‌నగర్ తదితర బీస్తీలల్లో ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి చిరునామ అని, అటువంటి పార్టీని మరోసారి ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ రఫీ, సీనియర్ నాయకులు, ఉద్యమనేత మహ్మద్ మక్సూద్‌ఆలీ పాల్గొన్నారు.



కొంపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్, మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ తదితరులు

# వివేకానంద్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిద్దాం..

**కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం..**

దుండిగల్,నవంబర్24: కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను ముచ్చటగా మూడోసారి అసెంబ్లీకి పంపించి హ్యాట్రిక్ విజయాన్ని అందిద్దామని పలువురు స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు, నేతలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా పలు ప్రాంతాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుకు ముందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎట్లుండే..? ఇపుడు ఎలా ఉంది అనే అంశాలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చేసే అసత్యప్రచారాలను నమ్మొద్దన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అన్నా అంటే నేను ఉన్నా అని పలికే నేత కేపీ.వివేకానంద్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

● గాజులరామారం సర్కిల్ పరిధి, జగద్గిరిగుట్టలోని సీసాల బస్తీ, మగ్దుంనగర్, పొలాలబస్తీ, రింగ్‌బస్తీలల్లో గడపగడపకు బీఆర్ఎస్ పేరుతో కార్పొరేటర్ కొలుకుల జగన్ పార్టీ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


● చింతల్ డివిజన్ పరిధిలోని రొడామిస్త్రీనగర్‌లోని మసీద్‌వద్ద కార్యకర్తలతో కలిస మహ్మద్ మక్సూద్ ఆలీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30నజరిగే ఎన్నికల్లో కేపీ.వివేకానంద్‌కు ఓటువేయాలని అభ్యర్థించారు.

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లల్లో డిప్యూటీమేయర్ ధన్‌రాజుయాదవ్, కార్పొరేటర్ ప్రణయ, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



జగద్గిరిగుట్టలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ జగన్ తదితరులు

● నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో కో-ఆప్షన్ సభ్యురాలు వాణీ ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, రంగరాయప్రసాద్ తదితరులు



రోడామిస్త్రీనగర్‌లోని మసీద్ సమీపంలో మక్సూద్‌ఆలీ, తదితరులు



బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తున్న నిజాంపేట్ కో-ఆప్షన్ సభ్యురాలు వాణి